

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

ఆదివారం 30 మార్చి 2025

# రోగులకు మెరుగైన చికిత్సలు అందించడంలో రాష్ట్రం లోనే ఆదర్శంగా మెదక్ జిల్లా

✦ వైద్య ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ఆకస్మిక పర్యటనలు
✦ కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు ఆకస్మికంగా తనిఖీ
✦ వైద్యాధికారులు సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహించడం హర్షనీయం : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 5లో



## బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు

✦ శని అమావాస్య పురస్కరించుకొని శనీశ్వరునికి తైలాభిషేకం చేసిన మంత్రి



మిగతా 4లో

## పలు పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమీషనర్ అనురాధ

✦ పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను సీజ్ చేసిన వాహనాలను రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ ల పరిశీలన
✦ వాహనాలను యజమానులకు త్వరగా అప్పగించాలి
✦ అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి ప్రజల మన్ననలు పొందాలి
✦ ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి
✦ సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలి
✦ ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలి
✦ ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

మిగతా 8లో



## పదవి విరమణ సహజం : డిపిఆర్ఓ రవి కుమార్




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పదవీ విరమణ పొందుతున్న నాగరాజు శర్మ ను డిపిఆర్ఓ మరియు సమాచార ఇంజనీరింగ్ కార్యాలయ అధికారులు , సిబ్బంది కలెక్టరేట్ లోని డిపిఆర్ఓ కార్యాలయంలో శనివారం రోజున ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ రవికుమార్ మాట్లాడుతూ ... నాగరాజు శర్మ సమాచార పౌర సంబంధాల శాఖలో దాదాపు 32 సంవత్సరాలు పబ్లిసిటీ అసిస్టెంట్ గా, ఆడియో విజువల్స్ సూపర్వైజర్ గా విశేష సేవలు అందించి జిల్లా కలెక్టర్ల నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం వరకు ఫోటోగ్రాఫర్ గా సేవలందించి మెప్పు పొందారని అన్నారు. ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సహజమని భావి భవిష్యత్తు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ భూపాల్ రెడ్డి, రిటైర్డ్ డిపిఆర్ఓ శాంతి కుమార్, సమాచార శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తిరుపతి నాయక్, రిటైర్డ్ ఏవీఎస్ కిషోర్ బాబు, నిజామాబాద్ ఏవీఎస్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది రాములు, మల్లికార్జున్, నీరజ, రేణుక, స్వామి చరణ్,సైదులు, మహేష్, భావోద్దీన్, కుమార్, రామస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## హెూంగార్డుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఏ ఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్



మిగతా 5లో

✦ హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం ✦ యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ ముఖ్యం
✦ హెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులమే మన కుటుంబం పోలీస్ కుటుంబమే
✦ ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ లకు వెళ్లి జీవితాలు నాశనం చేసుకోరాదు



## విద్యార్థులు ఇష్టపడి చదవాలి : మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధి కొత్త బస్టాండ్ సమీపంలోని గ్లోరియస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. ప్రతి ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం విశ్వాసాన్ని నింపుతాయన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల ప్రోత్సాహం తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే అద్భుత ఫలితాలను సాధిస్తారన్నారు. చదువుతోపాటు ఆటపాటలు కూడా చాలా అవసరమన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను నాయకులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి, కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, పాఠశాల యజమాన్యం, శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ కొత్వల్ హరికృష్ణ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన ఆర్ టి సి బస్టాండ్

### -పట్టించుకోని అధికారులు ,పాలకులు

***- రాత్రి పూట మందు బాబులకు అడ్డా***
***- పగలు ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్***
***- ప్రయాణీకులకు నిలువ నీడ లేదు***
***- కూర్చోవడానికి సౌకర్యాల కరువు***
***- పాడుపడి పోయిన మరుగు దొడ్లు***
***- మరమ్మతులకు నోచుకోక***
***- శిథిలావస్థకు చేరిన షెల్టర్***
***- గ్రామం మధ్యలో దిష్టి బొమ్మలా***



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ప్రయాణీకుల సౌకర్యార్థం మండల కేంద్రంలో నిర్మించిన ఆర్ టి సి బస్టాండ్ నిర్వహణా లోపం వల్ల అధ్వాన్నంగా మారింది.అటు ఆర్ టి సి అధికారులు పట్టించుకోరు , కనీసం పాలకుల కూడా ఇటు వైపు చూడరు.రాత్రి పూట మందు బాబులకు అడ్డా గా మారింది.పగలు ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ లా ఉండి పోతుంది.దుబ్బాక నుండి సికింద్రాబాద్ కు ఉదయం 5.30 గంటల నుండి సాయంత్రం 6.30 నిమిషముల వరకు ప్రతి 40 నిమిషాలకు ఒక బస్సు , మోతె, రుద్రారంనుండి సిద్దిపేటకు బస్సుల రాక పోకలు జరుగుతాయి.ప్రయాణీకులకు నిలువ నీడ లేక వర్షాలకు ఎండల తీవ్రతకు నానా ఇబ్బందులు పడుతున్నారు. కూర్చోవడానికి సౌకర్యాలు లేక పోవడం వల్ల చిన్నపిల్లలు , వృద్ధులు నిలబడలేక వారి బాధలు వర్ణనాతీతం. మరుగు దొడ్లు పాడు పడి పోవడం వల్ల కనీస అవసరాలు తీర్చుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది.బస్ షెల్టర్ నిర్మించిన నాటి నుంచి ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో శిథిలావస్థకు చేరింది.గ్రామం మధ్యలో దిష్టి బొమ్మలా ఉందంటూ చూసిన వారు హేళనగా చర్చించుకోవడం జరుగుతుంది. విద్యుత్ దీపాలు లేక రాత్రి పూట బస్టాండ్ ఆవరణ అంతా దయ్యాల కొంపలా ఉంటుంది.బస్సులు లోపలికి వెళ్లక పోవడం వల్ల రోడ్ల పైననే ప్రయాణీకులను దించడం ఎక్కించుకోవడం తో ఎప్పుడూ ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితులు ఉన్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు





స్పందించి ప్రయాణీకులకు తగు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.ప్రతి బస్సు బస్టాండ్ లోపలే ప్రయాణీకులను దించడం ఎక్కించుకోవడం చేసే విధంగా డిపో మేనేజర్ తగు చర్యలు చేపట్టాలని పలువురు ప్రయాణీకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంగన్వాడి స్కూల్‌లో రంజాన్ వేడుకలు




కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని హరిదాస్ పూర్ అంగన్వాడీ లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ ప్రాముఖ్యతను పేరెంట్స్ కు పిల్లలకు తెలియ చేశారు. సేమ్యా స్వీట్ చేసి అందరికి తినిపించాము. ECCE డే (పూర్వప్రాథమిక దినోత్సత్వం) కూడా చేసి పిల్లలు నేర్చుకున్న వి పేరెంట్స్ ముందు చేసి చూపించారు ఈ కార్యక్రమలు అందరినీ ఆకట్టుకున్నాయి అంగన్వాడీ సూపర్వైజర్ శ్యామల. అంగన్వాడి టీచర్ ఏసు మని అంగన్వాడి పిల్లల పేరెంట్స్ పాల్గొన్నారు.

## త్వరలో దుబ్బాక లైబ్రరీ భవన నిర్మాణకి నిధులు మంజూరు చేపిస్తా

**: దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కెడం లింగమూర్తి ఆదేశానుసారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి ని కలిచారు. అనంతరం దుబ్బాక లైబ్రరీ భవనం నిర్మాణం కోసం నిధులు కేటాయించాలన్నారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని ఆయన కోరారు. ఈ విషయం పై చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ డెవలప్మెంట్ అర్బన్ ఫెడరేషన్ క్రింద కోటి 50 లక్షలతో భవనం నిర్మించుకుందామని చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీ రాజు స్వామి రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## కమ్యూనిటీ వర్గాల వారితో న్యాయ అవగాహన సదస్సు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రతినిధులకు న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర మాట్లాడుతూ మత పరమైన సమస్యలకు త్వరత్వముగా పరిష్కరించుకునేందుకు కమ్యూనిటీ హాల్ లాంటి వాటిల్లో పరిష్కరించుకుంటే సమయము మరియు డబ్బు వృధా అవ్వకుండా ఉంటుంది జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ కులాలు మతాలు వారీగా వారి వారి కమ్యూనిటీ హాలు నిర్మించుకొని అందులో తగు వివాదాలు పరిష్కరించిన విధంగా పెద్దల వారి సమక్షంలో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి తాతనుగుణంగా కేసుల సంఖ్య పెరగకుండా చిన్న చిన్న సమస్యలను వారి వారి వర్గాలు పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా వృధా కాకుండా చూసుకోవాలన్నారు మరియు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర మరియు జిల్లా న్యాయ




సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్, వివిధ వర్గాల సంఘాల ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కులాల పేరుతో దూషించుకోవద్దు



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : కులాల పేరుతో ఒకరిని ఒకరు దూషించుకోవద్దని ఎస్.ఐ.శంకర్ ఇంఛార్జి తహశీల్దార్ శ్రీనివాసు అన్నారు. శనివారం మండల పరిధిలోని బూర్గుపల్లిలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండాలని, బాల్య వివాహాలు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరో.రమేష్, గ్రామకార్యదర్శి ఎండి. పాష, నాయకులు పెరుమాండ్లగౌడ్, కాశీరాం, శ్రీశైలంగౌడ్, కిషోర్,సాయిలు తదితరులున్నారు.

IN THE COURT OF HON'BLE III
ADDL. CHIEF JUDGE CITY CIVIL
COURT AT : HYDERABAD
OPNo. 2400 of 2023
BETWEEN:
Sangeetha and another
...Petitioners
V/S
Dilip Maurya and others
.... Respondents
To
R-1 & 2
Dilip Maurya, S/o Ram Roop Maurya, Aged Major, (Owner of the crime vehicle bike bearing No. TS .13. HTR. 1704). R/o H.No. 1-30, Nandigama village, Patancheru mandal, Sangareddy.
Shiva Dayal Kumar, S/o Kishore, Aged Major, (rider of the crime vehicle bike bearing No. TS .13. HTR. 1704). R/o H.No. 1-30, Nandigama village, Patancheru mandal, Sangareddy.
Please take notice that the petitioners herein have filed the above O.P.No. 2400 of 2023, claiming compensation against you and others. The said case is posted on 17-04-2025 for your appearance either in person or through an Advocate. If failed to appear before the Hon'ble Court the said date at 10.30 A.M. the matter will be heard and decided exparte
(BY ORDER OF THE COURT)
M.VENKATAIAH, ADVOCATE
0/0 Sree Nilayam, 1st floor,
H.No. 3-10-10/A, Gokhale
Nagar, Library Lane,
Ramanthapur, Hyderabad.
Mobile No. 98482 55392

## నవోదయ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సెయింట్ ఆన్స్, విద్యార్థి

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన కుకునూరుపల్లి సెయింట్ ఆన్స్ హై స్కూల్ విద్యార్థి చొప్పదండి హరిహరన్,పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్ చంటి సరోజినీ నాయుడు,విద్యార్థితో పాటు తల్లిదండ్రులులను అభినందించారు.ఈసందర్భంగా కరెస్పాండెంట్ చంటి మాట్లాడుతూ నవోదయలో ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణత సాధించడమంటే విద్యార్థులు మంచి ప్రావీణ్యం కలిగి ఉండాలి.అలాంటి ప్రావీణ్యాన్ని కలిగించే విధంగా సెయింట్ ఆన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమర్ధవంతంగా విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చునని తెలియజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బచ్చు రాజు పల్లిలో పౌర హక్కుల దినోత్సవం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి గ్రామంలో శనివారం ఇన్చార్జి తాహసిల్దార్ రమ్యశ్రీ,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో కుల వివక్ష లేకుండా అందరూ అన్నదమ్ముల గా కలిసి మెలిసి ఉండాలన్నారు. హొటల్ లలో రెండు గ్లాసుల పద్ధతిని విడనాడాలన్నారు.ఎవరైనా కులం పేరుతో దూషించినట్లయితే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఇమాద్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, కానిస్టేబుల్ నవీన్,మహేష్, బన్సీలాల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురైన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలంలోని పెద్ద మాసానిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గుమ్మడిదల వెంకటయ్య(55) అనే రైతు
తనకున్న వ్యవసాయ పొలంలో వరి సాగు చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో కండ్ల ముందే వేసిన పంట ఎండిపోవడంతో మనోధర్యానికి గురయ్యాడు. అంతేకాకుండా పంటను కాపాడుకునేందుకు అప్పులు చేసి బోర్లు వేశాడు. వేసిన బోర్లలో సుక్క నీరు రాకపోవడంతో ఏం తెలియని దుస్థితితో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత సంవత్సరం తన పెద్ద కూతురు వివాహానికి చేసిన ఐదు లక్షల అప్పు బోర్లు వేసి ఎందుకు తెచ్చిన 5 లక్షలు అప్పు ఏలా తీర్చాలో దిగ్భ్రాంతికి గురైన వెంకటయ్య గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు కోరారు. భార్య లత ఇద్దరు కుమార్తెలు నాగలక్ష్మి అశ్వితలు ఉన్నారు.

## రాంపూర్ హైస్కూల్లో ఉగాది "బాలకవుల సమ్మేళనం"



రామాయంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీ విశ్వావసు తెలుగు ఉగాది నామ సంవత్సర ముందస్తు వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగు భాషోపాధ్యాయులు యాడవరం చంద్రకాంత్ గౌడ్ గారి ఆధ్వర్యంలో "బాలకవుల సమ్మేళనం" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల చక్కటి కవితాగానం అందరినీ ఆకట్టుకున్నాయి. విశ్వావసు తెలుగు నామ సంవత్సరంలో విద్యార్థులందరికీ మంచి చదువు ,జ్ఞానం అభివృద్ధి కావాలని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పబ్బోజి ఈశ్వరయ్య ఆకాంక్షించారు. కవి సమ్మేళనంలో కవితాగానం చేసిన బాల కవులకు కథల పుస్తకాలను బహుమతులుగా ప్రదానం చేశారు. విద్యార్థులందరికీ షడ్రుచుల తో కూడిన ఉగాది పచ్చడిని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ ,కుమారస్వామి , షాదుల్లా పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి మేజర్ న్యూ: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం, సంగారెడ్డిలో మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేశ్ నాయకులతో కలిసి మహనీయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి మరియు సంగారెడ్డి క్రాస్ రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా పరిషత్ దగ్గర సంగారెడ్డి X రోడ్ లో సుమారు 1000 మజ్జిగ ప్యాకెట్లను పలువురికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇల్లేందుల రమేశ్ మాట్లాడుతూ పేదల కోసం స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని, పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలంగాణ అభివృద్ధిలో ఎనలేని కృషి చేసిందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.మాజీ జిల్లా పరిషత్ చెర్మెన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం బడుగుబలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ అని, ఎన్టీఆర్ పేదల కోసం సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగు నింపారని తెలిపారు. పఠాన్ చేరు నియోజకవర్గ కన్వీనర్ కరికే సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతుందని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నారా చంద్రబాబు నాయుడు పార్టీని ముందుకు తీసుకెళుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇల్లేందుల రమేశ్, మాజీ జిల్లా పరిషత్ చెర్మెన్ ఆర్. శ్రీనివాస్ గౌడ్, పఠాన్ చేరు నియోజకవర్గ ఆడహక్ కమిటీ కన్వీనర్ కరికే సత్యనారాయణ, పార్లమెంట్ ఆడహక్ కమిటీ నాయకులు బందెన్న గౌడ్, మల్లేశం యాదవ్, ప్రకాష్, నాగేంద్ర (నాని), హనుమంతరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### కొండాపూర్ ఎంపీడీవో, ఉప తహశీల్దార్ ఆధ్వర్యంలో

## చలివేంద్ర ప్రారంభం



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు పక్కన చలివేంద్రం ఎంపీడీవో, ఉప తాసిల్దార్ ప్రారంభించరు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వేసవి బారి నుంచి ప్రజలు తమకు తాముగా రక్షించుకోవాలని డాక్టర్లు చెప్పే సూచనలు పాటించాలని, అత్యవసర సమయాల్లో మాత్రమే బయటికి వెళ్లాలని, బయటికి వెళ్లేటప్పుడు తలకు టవలు లేదా గొడుగును వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మర్రి ప్రదీప్ కుమార్, కొండాపూర్ పంచాయతి సెక్రటరీ ఓం ప్రకాష్, కొండాపూర్ మాజీ సర్పంచ్, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ఉగాది వేడుకలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శనివారం ఉగాది పర్వదిన పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి, తెలుగు సంవత్సరం,నెలలగురించి,తిథి, వార,నక్షత్రాల గురించి ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా వేద పాఠశాల కరస్పాండెంట్ పసల సంతోష్ శోభ మాట్లాడుతూ ఉగాది అంటే తెలుగు సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ కష్ట సుఖాలను సమాన రీతిలో చూడాలని,కష్టం వచ్చినప్పుడు కుంగిపోవద్దని,సుఖం వచ్చినప్పుడు పొంగిపోవద్దని,జీవితం అంటే తీపి చెదుల కలయిక అనీ,అన్నింటిని తట్టుకొని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఉగాది పచ్చడిని తయారు చేసి సేవించారు.ఈకార్యక్రమంలో అతోని మందల మహేష్ పిటి రవి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శని అమావాస్యతో మాందాపూర్ సైదాపూర్ లో భక్తుల తాకిడి

### పూజలో పాల్గొన్న గొల్లపల్లి సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్: శనివారం అమావాస్య కలిసి రావడంతో మాందాపూర్ లోని శని ఘాట్ భక్తులతో కిక్కిరిసింది. శనివారం కొండాపూర్ మండల పరిధిలోని మాందాపూర్ సైదాపూర్ లోని శని దేవాలయాల్లో శనియామావాస్య పర్వదినము సందర్భంగా ఆలయ పూజారులు శని దేవునికి భక్తులతో తైలాభిషేకం హోమం శని నివారణ పూజలను నిర్వహించారు . మాందాపూర్వని శని దేవాలయంలో గొల్లపల్లి సొసైటీ చైర్మన్ ఎల్ శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు చేశారు . పెద్ద సంఖ్యలో సంగారెడ్డి, హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాలో నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే శని దేవుని పూజల్లో పాల్గొన్నారు.

## బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు

### ✦ శని అమావాస్య పురస్కరించుకొని శనీశ్వరునికి తైలాభిషేకం చేసిన మంత్రి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా లోని ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్త క్షేత్రాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి చెందిన వేద పండితులు మంత్రి దామోదర్ రాజనర్సింహ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శని అమావాస్య సందర్భంగా ఆయన శనైశ్వర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్రమంలో శని యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హాజరైన ఈ ప్రత్యేక



కార్యక్రమానికి భక్తుల అధిక సంఖ్యలో హాజరయ్యారు. శనైశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత మంత్రి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. శని అమావాస్య పురస్కరించుకొని మీద పండితులు ఇక్కడకు వచ్చిన భక్తులకు మహిమపై ప్రవచనాలు అందించారు భక్తులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక హెూమాలలో పాల్గొనడం విశేషంగా కనిపించింది ద్వారా భక్తుల కోరికలు నెరవేరాలని మంత్రిగారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆశ్రమ కమిటీ సభ్యులు ఆశ్రమం అభివృద్ధి కోసం ప్రభుత్వపరంగా సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి



చేశారు. మాట్లాడుతూ బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమం ఎంతో పవిత్రమైన స్థలమని ఇక్కడ భక్తులు శనీశ్వరుని కృపను పొందడానికి ఎంతో విశ్వాసంతో వస్తుంటారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పిఠాధిపతి అవార్ధీత గిరి మహారాజ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేకమంది భక్తులు గ్రామ-స్తులు ఆశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలి : జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో శనివారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని అరికట్టాలని అన్నారు. ఏక్కడినుండి రవాణా అవుతుందో నిఘా పెట్టాలని తెలిపారు. సోషల్ మీడియాలో డ్రగ్స్ అవేర్నెస్ వీడియోలు, పోటోలలతో ప్రచారం చెయ్యాలనీ అన్నారు. విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన, డ్రాపౌట్ విద్యార్థులు మరియు ఇతరులు కాని



డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పోలిస్ అధికారులకు తెలిపారు. డ్రగ్స్ బారిన పడిన, పిల్లల ప్రవర్తన లో తెడా వచ్చిన వారిని జిల్లా అసుపత్రి లో డి-అడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. ఆర్టీసి కండక్టర్ మరియు డ్రైవర్ లకు సైతం డ్రగ్స్ రవాణా జరగకుండా బస్సు లో గుర్తించే చర్యల గుర్చి పోలిస్ అధికారులు శిక్షణ ఇవ్వాలని జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు



జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ రహదారుల వెంబడి అనధికారిక డివైడర్ కటింగ్స్ లను మూసి వెయ్యాలని అలాగే ఇతర గ్రామాల నుండి రహదారి కలిసే ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు వెయ్యాలని మరియు రోడ్ వెంబడి చెట్ల ఎల్లపుడూ పచ్చగా ఉండేలా చెయ్యాలని హెచ్ కె ఆర్ అధికారులకు తెలిపారు. రహదారుల వెంబడి డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని 2విలర్ నడిపే ప్రతీ ఒక్కరూ హెల్మెట్ దరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ, పోలిస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు జారీ చేసిన గోడపత్రికలను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్ చంద్రబోస్, ఆర్ అండ్ బి డీఈ వెంకటేశ్వర్, ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, బి డబ్ల్యు లక్ష్మీకాంత్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, కలక్టరేట్ ఏ ఓ అబ్దుల్ రహమాన్, నేషనల్ హైవే, జిజిఎచ్ సూపరిండెంట్ శాంతి, ఆర్టీసీ, వివిధ శాఖల అధికారులు

## నల్లవాగు గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకొని గురుకులానికి వెళ్లి మృతికి గల కారణాలను తెలుసుకున్న ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు గురుకుల పాఠశాలలో శంకరంపేట్ మండలం చీలపల్లి గ్రామానికి చెందిన నిఖిల్ అనే విద్యార్థి ఆకస్మిక మరణ వార్త విన్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హుటాహుటిన పాఠశాలకు వెళ్లి మృతికి గల కారణాలను పాఠశాల యొక్క ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పింది వాస్తవమో కాదు అని నిఖిల్ యొక్క తరగతి మిత్రులను కూడా ఎమ్మెల్యే గారు పిలిచి నిఖిల్ తరగతి క్లాస్ రూమ్ లో మరియు ఆటలు ఆడే సమయంలో తన యొక్క ఆరోగ్యం ఎలా ఉంటుంది అని నిఖిల్ యొక్క మిత్రులకు ఎమ్మెల్యే గారు అడిగి తెలుసుకున్నారు దానికి వారి మిత్రులు క్లాస్ రూమ్ లో మాత్రం నిఖిల్ యాక్టివ్ గా మరియు ఆరోగ్యంగా ఉండేవారని వారి మిత్రులు ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి చెప్పడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సిర్గాపూర్ మండల వైద్యాధికారి నిర్లక్ష్యం ఉంది అని ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా డీఎంహెచ్వో మేడం కి ఫోన్ చేసి గురుకులలో మరియు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక వైద్యాధికారులు ప్రతి నెల పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల యొక్క ఆరోగ్య విషయాలను తెలుసుకోవాలని మరియు ఇలాంటి సంఘటన ఇంకెప్పుడు పునరావృతం కవద్దని డీఎంహెచ్వో కి మరియు పాఠశాల ప్రిన్సిపాల్ కి ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు మరియు నిఖిల్ కుటుంబానికి మా ప్రభుత్వ అండగా ఉంటుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి రమేష్ చౌహాన్ దేవదాస్, జైరాజ్, శ్యామ్ ప్రసాద్ ముదిరాజ్, మరియు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జూనియర్ కళాశాల అధ్యాపక బృందం అధ్వర్యంలో ఎస్సెస్సీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం స్థానిక పరీక్షా కేంద్రం వద్ద ఎస్సెస్సీ పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు ఇంటర్మీడియెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వివరించడంతో పాటు అర్హత కలిగిన అధ్యాపక బృందాలు విద్యార్థులకు బోధిస్తున్న తీరును వారికి వివరించి బ్రోచర్లను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు బస్వరాజ్, మౌనిక, సౌజన్య, లక్షర్మోబి, సిబ్బంది అశోక్ తదితరులున్నారు.

## శనేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ



కొండాపూర్ మేజర్ న్యూస్: శని అమావాస్యతో మాందాపూర్ లో శనివారం అమావాస్య కలిసి రావడంతో మాందాపూర్ లోని శని ఘాట్ భక్తులతో కిక్కిరిసింది. శనివారం కొండాపూర్ మండల పరిధిలోని మాందాపూర్ లోని శని దేవాలయాములో అమావాస్య పర్వదినము సందర్భంగా ఆలయ పూజారులు శని దేవునికి భక్తులతో తైలాభిషేకం హెూమం శని నివారణ పూజలను నిర్వహించారు . మాందాపూర్ లోని శని ఘ్వాట్ దేవాలయం లో జిల్లా ఎస్ పి పరితోష్ పంకజ్, కుటుంబ సమేతంగా పూజలు చేశారు . వారికి ఆలా ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని పార్వతీ పరమేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## శనీశ్వర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని పంచగావ్ గ్రామంలో ప్రసిద్ది చెందిన శనీశ్వర దేవాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా శనీశ్వర స్వామి వారికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి ఆలయ అర్చకులు మరియు శ్రీ కాశీనాథ్ బాబా సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలు గ్రామాల భక్తులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హెూంగార్డుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఏ ఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్

✦ హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం ✦ యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ ముఖ్యం ✦ హెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులమే మన కుటుంబం పోలీస్ కుటుంబమే ✦ ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ లకు వెళ్లి జీవితాలు నాశనం చేసుకోరాదు





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని ఏఆర్ అడిషనల్ డీ సీ పీ సుభాష్ చంద్ర బోస్ అన్నారు. శనివారం రోజున జిల్లాలో ఉన్న హెూం గార్డు సిబ్బంది తో సి ఏ ఆర్ హెడ్ క్వార్టర్ లో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించి క్షేత స్థాయిలో ఉన్న వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్ధవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని తెలిపారు. డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని అన్నారు. అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు/ ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. ఈ దర్బార్ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ బాలకృష్ణ, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సత్య భూపాల్, మరియు సిద్దిపేట హెూంగార్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఏఆర్ కానిస్టేబుల్ ప్రవీణ్, హెూంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన చికిత్సలు అందించడంలో రాష్టం లోనే ఆదర్శంగా మెదక్ జిల్లా

✦ వైద్య ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ఆకస్మిక పర్యటనలు ✦ కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం తెల్లవారుజామున మూడు గంటలకు ఆకస్మికంగా తనిఖీ ✦ వైద్యాధికారులు సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహించడం హర్షనీయం : మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

కౌడిపల్లి మేజర్ న్యూస్: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పకడ్బందీగా చర్యలు చేపడతునట్లు జిల్లాలో వైద్య ప్రమాణాలు 24 గంటలు మెరుగు పరిచేందుకు ప్రభుత్వ ఆస్పత్రులను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ పేర్కొన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఉదయం తెల్లవారుజామున మూడు గంటలకు కౌడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ వైద్యాన్ని పేదలకు అతి చేరువలోకి తెస్తూ, పటిష్ట చర్యలు తీసుకుంటు న్నామన్నారు. రోగులకు మెరుగైన చికిత్సలు అందించడంలో రాష్ట్రం లోనే ఆదర్శంగా మెదక్ జిల్లా ఉందని అన్నారు. ఏరియా ఆసుపత్రిలోని ఆత్యవసర చికిత్స విబాగం ఇన్ పేషంట్ వార్డ్, ఔషధాలను నిలువ ఉంచిన డ్రగ్ స్టోర్ తదితర విభాగాలను పరిశీలించడం జరిగిందని మెదక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనితీరు రాత్రి వేళలో కూడా ఆదర్శంగా ఉందని వైద్యాధికారులు సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తున్నారని చెప్పారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి, అలాగే రోగులతో మాట్లాడి వారికి రాత్రి వేళలో అందుతున్న సదుపాయాలు మరియు వారి ఆరోగ్యం గురించి ఆరా తీసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ నర్సాపూర్ ఏరియా ఆసుపత్రిలో రాత్రి పుట అందుబాటులో ఉన్న వైదులు మరియు సేవలను పరిశీలిస్తుండగా సుమారు ఉదయం రెండు గంటల సమయంలో 108 వాహనంలో ఆవంచ గ్రామానికి చెందిన మహిళా పురిటి నొప్పులతో రావడం జరిగిందని , అట్టి మహిళకు ఆసుపత్రి వైద్య సిబ్బంది తక్షణమే స్పందించి సాదారణ కాన్పు చేసి తల్లి బిడ్డలను సురక్షితంగా వుంచడం హర్షణీయమని కొనియాడారు. అదే విదంగా సుమారు ఉదయం మూడు గంటల ప్రాంతంలో కౌడిపల్లి ప్రాథమిక





ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయగా ఆ సమయంలో కూడా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం చూసి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోనే మెదక్ జిల్లా వైద్య సేవలలో మొదటి స్తానంలో నిలబెట్టడానికి వైద్యశాఖలోని అన్నీ విభాగాలు కృషి చేస్తున్నాయని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా కేసులో నిందితులకు పదేళ్ల జైలు శిక్ష



పటాన్ చేరు మేజర్ న్యూస్ : గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితులకు పదేళ్ల జైలు శిక్ష విధించిన కోర్టు, జహీరాబాద్ కు చెందిన వీర్ శెట్టి, జురాసంఘం కు చెందిన జాదవ్ బన్సీలాల్ ,బీదర్ కు చెందిన ఫుట్రాజ్ నితారాం అనే నిందితులకు గంజాయి కేసులో శనివారం అడిషనల్ జిల్లా కోర్టు పదేళ్ల జైలు శిక్ష –లక్ష రూపాయల జరిమానా విధించినట్లు ఎక్సైజ్ శాఖ సిఐ పరమేశ్వర్ గౌడ్ తెలిపారు. ఎక్సైజ్ శాఖ అధికారి పరమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.... 508 కేజీల ఎండు గంజాయి దారకొండ నుండి జైరాబాద్కు రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు జిల్లా కోర్టు పదేళ్ల జైలు శిక్ష విధించింది. నిందితులకు జరిమానగా ఒక లక్ష రూపాయలు విధించడం జరిగింది. అని ఆయన తెలిపారు, అలాగే రెండు వాహనాలను సీజ్ చేయడం జరిగింది అని మీడియా సమావేశంలో ఆయన తెలిపారు.

# గుర్తుతెలియని మహిళ మృతి



పటాన్ చేరు మెజర్ న్యూస్ : పటాన్ చేరు మండల పరిధిలోని కర్తనూర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ మార్గంలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి, పోలీసుల వివరాల ప్రకారం గుర్తు తెలియని మహిళ మృతి చెందిందని పోలీస్ లకు స్థానికులు సమాచారం–అందించగా పోలీసులు –అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు, మహిళ వయసు సుమారుగా 40 నుండి 45 సంవత్సరాలు లోపు ఉంటుందని పోలీసులు తెలిపారు. నీలిరంగు బ్లౌజు పసుపు రంగు చీర ధరించింది అని తెలిపారు, ఆ మహిళ కుడి చేతిపై నరేందర్ సాయి సాత్విక్ అని ఇంగ్లీషులో టాటూ పచ్చబొట్టు వేయించుకుంది. అని పోలీసులు తెలిపారు, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు మహిళ మృతదేహాన్ని పటాన్చెరు మార్చురికి తరలించారు.

# కేంద్ర రాష్ట ప్రభుత్వాలు ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నాయి

**- రెండు నెలలైనా కూలీ ఇవ్వరా! - ప్రభుత్వాలు మొద్దు నిద్రను వీడాలి**



కొండాపూర్ మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో తోగర్ పల్లి, అలియాబాద్, గారకుర్తి గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలను పర్యటించరు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు మాట్లాడుతూ ఉపాధి హామీపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సరైంది కాదని 15 రోజుల్లో ఇవ్వాల్సిన కూలీ డబ్బులు 2 నెలలైనా ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఎంపీల జీతాలు లక్ష నుండి 1,24,000 కు పెంచిన కేంద్ర ప్రభుత్వం, ఉపాధి హామీ కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు ఎందుకు పెంచడం లేదని అన్నారు. సమ్మర్ అలవెన్స్, టెంట్లు, మెడికల్ కిట్లు, పనిముట్లు ప్రతికూలికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిత,చిన్నూ సాబ్,కృష్ణ తదితర కూలీలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాకలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు మతసామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని దుబ్బాక తహసిల్దార్ సంజీవ్ కుమార్ మిరుదొడ్డి తహసిల్దార్ ఉదయశ్రీ అక్బర్ పేట భూంపల్లి తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి. అన్నారు. శుక్రవారం రాత్రి దుబ్బాక కోమటిరెడ్డి రజనికాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్లు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభుదాస్ మిరుదొడ్డి నయాబ్ తాసిల్దార్ సందీప్ కుమార్ ఆర్ ఐ నరేందర్ తదితరులు ఉన్నారు.



సూర్య



# నియోజక వర్గంలో అభివృద్ధి పనులనుప్రారంభించిన దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని తోగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో వెంకటేశ్వర దేవాలయం మెయిన్ రోడ్డు నుండి పోచమ్మ దేవాలయం వరకు 10 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో సి సి రోడ్ల పనులకు శు క్రవారం ప్రారభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఇందరమ్మ కమిటీ సభ్యులు కంకణాల బాలకృష్ణ తండ్రి నవనీతం గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాల సంఘ నాయకులు కమిటీ హాల్ నిర్మించాలని వినతి పత్రం చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. తాను సానుకూలంగా స్పందించి తొందరలోనే చేపిస్తానని హామీ ఇచ్చారు. లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పట్నం ఎల్లయ్య కు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ తో పాటు 2 లక్షల ఎల్.ఓ.సి.చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి. మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓలపు నారాయణ సీనియర్ నాయకులు



గాంధారి నరేందర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డనేటర్ విజయ్ రెడ్డి ( అమర్ ) ఇందిరమ్మ కమిటీ సభ్యులు పంది రాజు వడ్డే కిష్టయ్య మహమ్మద్ షఫీ నాయకులు చెలివెరీ రాంరెడ్డి కొండల్ రెడ్డి భూపాల్ రెడ్డి వెంకటేషం స్వామి డైరెక్టర్ కృష్ణ,ముదిరాజు మాత్సశాఖ సొసైటీ చేర్మెన్ నరేష్, మాల సంఘము అద్యక్షులు రాములు కాలేపు యాదగిరి నాయకులు ప్రవీణ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ సాజిద్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాకలో టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: దుబ్బాక పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్ద టీడీపీ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం రోజున దుబ్బాక టీడీపీ నాయకులు హడాక్ కమిటీ సభ్యులు ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ పాలనలో రూ.2కే కిలో బియ్యం జనతా వస్త్రాలు పేదలకు పక్కా ఇళ్లు మహిళలకు ఆస్తిహక్కు కరణాలు మునసబు పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారన్నారు. సంక్షేమ పథకాలు విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారన్నారు. వృద్ధులు వితంతువులు వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించిందన్నారు. టీడీపీ ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతం మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేకంగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనా తెలుగు దేశం పార్టీదే అన్నారు. 1985లో ఆ కార్పొరేషన్ను స్థాపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రాములు ర్యాకం రవీందర్ పెంబర్తి భాస్కర్ రాగుల శంకర్ గౌడ్ జీడిపల్లి లింగం దమ్మగౌని అంజగౌడ్ పాల్గొన్నారు.

# నల్లవాగు గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల్ నల్లవాగు గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శంకరంపేట్(ఆ) మండలం చిలపల్లి గ్రామానికి చెందిన దార నిఖిల్ శనివారం మృతి చెందడంతో విద్యార్థి మృతికి పాఠశాల సిబ్బంది కారణం అని వారి తల్లిదండ్రులు దార సుధాకర్ వికలాంగులు మరియు వారి బంధువులు పాఠశాల బయట ఆందోళన చేస్తున్నారు ఈ విషయం తెలుసుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అక్కడికి చేరుకొని విద్యార్థికి గత కొద్ది రోజులుగా జ్వరం వస్తున్నా, ప్రభుత్వము, పాఠశాల సిబ్బంది మరియు ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్ల ఇన్ఫర్మేషన్ ఇవ్వకపోవడం వల్లనే విద్యార్థి మృతి చెందినట్లు వారి తల్లిదండ్రులు విన్నవించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చీఫ్ సూపరింటెండెంట్ తో ఫోన్లో మాట్లాడి, ఈ మృతికి కారణమైన ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు ఆ విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం మరియు10,లక్షలు ఆర్థిక సాయం ఇప్పించి వారిని ఆదుకోవాలని కోరారు విద్యార్థిని అంత్యక్రియలకు ప్రభుత్వం నుండి 50 వేల రూపాయల ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందింపజేసిన మాజీ ఎమ్మెల్యే మీ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మీతో పాటు ఉండి ప్రభుత్వంపై పోరాటం చేస్తానని కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో ఉమాశంకర్, ఎస్సైలు వెంకట్ రెడ్డి సాయిలు, మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు పాటిల్, రామ్ సింగ్, మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, రవీందర్ నాయక్, విజయ్ సల్మాన్ ఎంబీఆర్ యువసేన తాలూకా అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమేష్, యువత అధ్యక్షులు నర్సా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల్ల.సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఖేడ్ మండల కేంద్రానికి చెందిన మూడ విఠల్ కి సీఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 30,000రూ మరియు సీనియర్ జర్నలిస్ట్ గోస్కే శ్రీనివాస్ కి సీఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 12000రూ అలాగే మనూర్ మండల్ బెల్లాపూర్ గ్రామానికి చెందిన మేకల దత్తు రెడ్డి కి సీఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 12000 మరియు తుమ్నూర్ గ్రామానికి చెందిన లలిత సీఎం సహాయనిది చెక్కు రూపాయలు 11000 శంకరంపేట్ మండల పరిధిలోని గొట్టి ముక్కుల మాజీ సర్పంచ్ రుద్ర గంగారంకి సీఎం సహాయనిది చెక్కు 32,000 రూ మరియు 52,000రూ సిర్గపూర్ మండల గ్రామానికి చెందిన లలిత కి సీఎంఆర్ఎఫ్ చెక్కు రూపాయలు 17,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి, మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి, లక్ష్మణ్ రెడ్డి, వెంకన్న, శంకర్ నాయక్ పెరిమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపద వనంను పరిశీలించిన డిఆర్డిఓ



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం శివారులో ఉన్న సంపద వనంలో నాటిన మొక్కలను శనివారం పరిశీలించిన డిఆర్డిఓ జయదేవ్ ఆర్య ఈసందర్భంగా సంపదమంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సరైన వసతులు ఉన్నాయా అని వారిని అడిగి తెలుసుకున్నారు. సంపదనంలోని మొక్కలను కాపాడాలని ఆయన అధికారులకు సూచించారు.ఆయన వెంట కొండపాక ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కుకునూరుపల్లి ఇంచార్జ్ ఎంపీడీవో రాంప్రసాద్,పంచాయతీ కార్యదర్శి మమత,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత వినియోగించుకోవాలి

**: మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కట్ట శంకర్**



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం రో 6,000 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించిందని యువత ఈ పథకాన్ని వినియోగించుకోవాలని మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కట్ట శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు రాష్ట్రంలో అర్హులైన యువకులకు ప్రభుత్వం నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం చేయనుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు మార్చ్ 10 కూడా తేదీ నుంచి ఏప్రిల్ 5వ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగుల లబ్ది ఉన్నారని తెలిపారు స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్త ప్రభుత్వం సబ్సిడీ వాటాను పెంచడంతో చాలామందికి ఆర్థికంగా సహాయం అందుతుందన్నారు ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతా కావున ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

# మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం జోగిపేట ఎస్ఐ పి.పాండు




అందోల్ మేజర్ న్యూస్: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని జోగిపేట ఎస్ఐ పి.పాండు కోరారు.శనివారం స్థానిక వ్యవసాయ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల పట్ల ఆకర్శితులు కాకుండా ఆరోగ్యవంతమైన జీవితంపై ఆశలు పెంచుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తామని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పి, డ్రగ్స్కు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమాచారం తెలిస్తే1098కు సమాచారం అందించాలని ఆయన సూచించారు. డ్రగ్స్ తో యువత ఎలాంటి చెడుదారుల్లో నడవకుండా మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని, తమ తమ కుటుంబాలలో మీ పరిసర ప్రాంతాలలో మాదక ద్రవ్యాల వినియోగం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్పందన , టీచింగ్ అసోసియేట్స్ హర్షిత , సంహిత తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి ఉగాది పర్వదిన సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్

**- వారి సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానోత్సవము చేసిన తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం : తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి**

తూప్రాన్: మేజర్ న్యూస్: తూప్రాన్ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నారని తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం. జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం తూప్రాన్ మున్సిపల్ సిబ్బందికి ఉగాది పర్వదిన సందర్భంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డ్ లు తన చేతుల మీదుగా ఇవ్వడం గర్వించదగినదని వారి సేవలను గుర్తించి ఉగాది పురస్కార అవార్డ్ ప్రధానోత్సవము చేయడం తూప్రాన్ ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం అని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పట్టణాల్లో, పల్లెల్లో వీధులు శుభ్రంగా ఉండడానికి కారణం కేవలం పారిశుధ్య కార్మికులు మాత్రమే అని అలాంటి వారికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు. ప్రతి పారిశుధ్య కార్మికునికి స్టీల్ వాటర్ బాటిల్ ను తన వంతుగా ఉచితంగా అందిస్తానని పేర్కొంటూ అప్పటికప్పుడే ఒక మూడు నాణ్యమైన మిల్టన్ కంపెనీకి చెందిన స్టీల్ వాటర్ బాటిళ్లను అందజేశారు. మిగతా వారికి ఇవ్వడానికి మున్సిపల్ కమిషనర్ కు అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి మాట్లాడుతూ విధినిర్వహణ లో పారిశుధ్య కార్మికులు పడుతున్న పాట్లు కృషి అభినందనీయమని ప్రతి పనికి ముందుండి సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం అని పేర్కొంటూ అలాంటి వారికి తూప్రాన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా సన్మాన పత్రం బహుకరించడం అందరూ మరింత బాధ్యతగా వ్యవహరించి ఉత్తమ సేవలు అందిస్తారని తెలిపారు. తూప్రాన్ ప్రెస్ క్లబ్ నాయకులు వార్తల సేకరణలో ఎంతో బిజీగా ఉన్నా ఇంత మంచి కార్యక్రమానికి ఆర్గనైజ్ చేసి పారిశుధ్య కార్మికుల సేవలు గుర్తించి చిరకాలం నిలిచే సర్టిఫికెట్ అందజేయడం వారి పూర్వజన్మ సుకృతం




అని అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మండుటెండలో సైతం నిలిచి ప్రజలకోసం అహర్నిశలు చేస్తున్న కృషి సేవా అభినందనీయమని వారి సేవలను శ్లాఘించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయపాలెం వేణుగోపాల్, భాస్కర్ గౌడ్ లు ఒకరోజు ముందు వారి ధృడ సంకల్పంతో ముందుకు వచ్చి అమలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంఠాయ-పాలెం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి జీ. భాస్కర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ లు ఆర్.శివశంకర్ గౌడ్, పి.ఆంజనేయులు గౌడ్, చెలిమెల రామస్వామి, పి.నగేష్ గుప్త, ఎస్.సందీప్ కుమార్, వి.శివ కృష్ణ గౌడ్, సర్గల స్వామి, జయ-పాల్ రాథోడ్, బాలసాయి హరిప్రసాద్, భూషణం చారి, కోవూరు శ్రీనివాస్ గుప్త లు పాల్గొనగా కార్యక్రమానికి జర్నలిస్ట్ కడిమే మోజెస్ తోపాటు మున్సిపల్ మేనేజర్ ఏ.రఘువరన్, మధు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత తాసిల్దార్ ఆఫీస్ డోర్లు మాయం

**- ఇంటి దొంగల పనేనా?**
**- సందేహం వ్యక్తం చేస్తున్న స్థానికులు**



తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ పట్టణంలోని పాత తాసిల్దార్ కార్యాలయం తో పాటు మిగతా కార్యాలయాలు కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని నిర్మించారు. కానీ ఇప్పటికీ ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు కారణం బిల్లుల చెల్లింపులో జాప్యం అని తెలుస్తోంది బిల్లులు చెల్లించే వరకు కాంట్రాక్టర్ బిల్డింగ్ ఇప్పట్లో అప్పగించే పరిస్థితి లేదు. దీంతో బిల్డింగ్ నిర్మాణానికి అప్పట్లో ఉన్న కార్మికులు పాత తాసిల్దార్ కార్యాలయాన్ని తాత్కాలిక ఆవాసంగా మార్చుకున్నారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయం త్వరగానే పూర్తవుతుంది అని అందరు భావించారు. త్వరలోనే ప్రారంభిస్తారని కూడా అనుకున్నారు. ఫినిషింగ్ వర్క్ తప్ప పూర్తిగా బిల్డింగ్ పూర్తయింది. కానీ బిల్లులు బకాయిలు ఉండడంతో కాంట్రాక్టర్ తాళం వేసుకొని వెళ్లిపోయాడు. ఎలాగో కొత్త ఇంటిగ్రేటెడ్ భవనం ఓపెన్ కాబోతుంది కాబట్టి, పాత తాసిల్దార్ కార్యాలయాన్ని కూల్చేస్తారని అందరూ భావించారు. కానీ అందుకు విరుద్ధంగా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ సైతం బిల్లులు ఇచ్చేదాకా భవనాన్ని అప్పగించేది లేదంటూ చేతులెత్తేశాడు. దీంతో పాత తాసిల్దార్ కార్యాలయం అక్రమార్కులకు వరంలా మారింది. ఎంచక్కా ఉన్న తలుపులను, కిటికీలను పక్కా ప్లానింగ్ తో, రాత్రి రాత్రి ఊడతీసుకొని ఉడయించారని తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఉన్న ఎంపీడీవో కార్యాలయం కోర్టు భవనానికి దాదాపుగా ఖరారు అయినట్టు తెలుస్తోంది. పాత తాసిల్దార్ కార్యాలయాన్ని మరమ్మత్తులు చేయించి, అందులోకి ఎంపీడీవో కార్యాలయాన్ని పంపే యోచనలో అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. అయితే బిల్డింగ్ కు అమర్చిన సగం డోర్లు, కిటికీలు తదితర వస్తువులు మాయమయ్యాయి. పూర్తిగా శిథిలావస్థకు చేరిన ఈ బంగ్లాను రిపేర్ చేయాలంటే సుమారు కనీసం 10 నుంచి 15 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఇంత ఖర్చు చేసినా అంత సౌలభ్యంగా ఉంటుందన్న గ్యారెంటీ లేదు. దీంతో ఎప్పటిలాగే అప్పుడున్న బిల్లింగ్ అలాగే ఉంచితే సరిపోయేది కదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా డోర్లు, కిటికీలను చక్కగా ఊడదీసి రాత్రికి రాత్రి గాయాబ్ చేశారు. అయితే ఈ దుశ్చర్యకు పాల్పడిన వ్యక్తులు ఎవరనేది విచారించాల్సింది. దీంతోపాటు గత సంవత్సరమే నిర్మించిన కొత్త రేకులు సైతం మాయమయ్యాయి. పోలీస్ కేసు పెడితే విచారంలో నిజా నిజాలన్నీ బయటకు వస్తాయి. ఇది ఇంటి దొంగల పని అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాయమైన డోర్లు కిటికీలు రేకులు తదితర సామాగ్రి ఎక్కడికి వెళ్లిందో గుర్తించి దొంగలను అదుపులోకి తీసుకొని, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా అధికారులు వెంటనే స్పందించి వాటిని రికవరీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఎందుకంటే త్వరలోనే అందులోకి ఎంపీడీవో కార్యాలయం వచ్చా అవకాశం మెండుగా ఉంది.

# వెల్మాకన్న గ్రామంలో నేటి నుండి శ్రీ రాయగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రాయగిరి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నేడు స్వామి వారికి ఉదయం నుంచి సుప్రభాతం , పంచామృత, అభిషేకం, కంకణ ధారణ , అఖండ దీపారాధన, ధ్వజారోహణం వంటి కార్యక్రమాలు వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించి భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు. సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించనున్నట్లు అనంతరం తీర్థ ప్రసాదాలు ఇవ్వడం తెలిపారు. అలాగే ఇదే రోజు సాయంత్రం బండ్ల తిరుగుట కార్యక్రమం ఉంటుంది. ఈ ఉత్సవాలు నేటి నుంచి నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి పేర్కొంది. ఉత్సవాల్లో భాగంగా మరుసటి రోజు సోమవారం నాడు అభిషేకం , కుంకుమార్చన , అన్నదాన వితరణ సాయంత్రం పాచి బండ్లు తిరుగుట, సాయంత్రం 10 గంటలకి శివలీల వీధి నాటకం మొదటి భాగం నిర్వహించడం జరుగుతుంది. మంగళవారం నాడు సామూహిక సత్యనారాయణ వ్రతాలు రాత్రి శ్రీవారి కల్యాణ మహోత్సవము , తిరువీధి అశ్వహనాసేవ శివలీల వీధి నాటకం రెండో భాగం అర్ధరాత్రి లంక దాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. బుధవారం ఉదయం చక్రస్నానము శ్రీవారి అభిషేకము తర్వాత ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. కావున ఈ ఉగాది పర్వదినాన నిర్వహిస్తున్న స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారినీ దర్శించుకుని ఆశీస్సులు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ వైస్ ఎంపిపి నవీన్ కుమార్, ఆలయకమిటి అధ్యక్ష ఉపాధ్యక్షులు కమిటి సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు, భజన మండలి పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని హష్మీ మజీద్ లో రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షలు విరమింపజేసిన రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, మండల మాజీ కోషన్స్ సభ్యులు నవాబ్, మాజీ ఎంపీటీసీ ముజామిల్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు ఉబెద్, అబ్బు పటేల్, చింటు నరేష్, సలీం, నాథక్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పాఠశాలలో ముందస్తు ఉగాది పండగ వేడుకలు




రాయపోల్ మేజర్ న్యూస్. రాయపోల్ మండలంలోని ముందస్తు ఉగాది పండుగ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ సాంప్రదాయ బద్ధమైన వస్త్రాలు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. అధ్యాపక బృందం పిల్లలకు ఉగాది గొప్పతనం ఉగాది పచ్చడి తయారీ విధానం తయారు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాన్ని ఇచ్చి పిల్లలను ఉత్సాహపరిచారు. ఉగాది పండుగ అంటే తెలుగు సంవత్సరం మొదలవుతుందని తెలిపారు. పిల్లలందరూ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీకృష్ణ, మల్లికార్జున్, రమేష్, మంజుల, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్ల కలెక్షన్ కోసం ఓ కుటుంబం నిరసన

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నివసించే సురేష్ కుటుంబం మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ ఇవ్వాలంటూ శనివారం కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుపై ఖాళీ బిందెలు,డ్రమ్ములతో నిరసన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీకి తాను టాక్స్ లు చెల్లిస్తున్న సదరు



మిషన్ భగీరథ సిబ్బంది వినిపించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. దీంతో గత వారం రోజులుగా తాగునీటి ఇబ్బందులతో కుటుంబం ఇక్కట్లు ఎదుర్కొంటుందని వాపోయారు. రెండు కుటుంబాలకు కలిపి ఒకే గేటు ఉన్న కారణంగా నల్ల కలెక్షన్ ఇవ్వడం కుదరదని దురుసుగా ప్రవర్తిస్తున్నారని కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేశారు.తమకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను సురేష్ కుటుంబం విజ్ఞప్తి చేస్తుంది.

# పలు పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమీషనర్ అనురాధ

- పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను సీజ్ చేసిన వాహనాలను రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ ల పరిశీలన
- వాహనాలను యజమానులకు త్వరగా అప్పగించాలి
- అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి ప్రజల మన్ననలు పొందాలి
- ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలి
- సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలి
- ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలి
- ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ లను శనివారం రోజున పోలీస్ కమీషనర్ అనురాధ సందర్శించారు.ఇందులో బాగంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు .ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.రాయపోల్ పోలీస్ స్టేషన్లో రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు.పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. (విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని తెలిపారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక ,జూదం,పి డి ఎస్ రైస్ అక్రమ రవాణా పై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు.ఆన్లైన్ గేమ్స్,ఆన్లైన్ బెట్టింగ్ లపై నిఘా పెంచాలన్నారు.సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలన్నారు. పిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు.అధికారులు,సిబ్బంది సమన్వయంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, తొగుట సిఐ లతీఫ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, మరియు ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# బీదవాని గుండెల్లో దిగులు దులుపే ఉగాది
## : రుస్తుం, ప్రఖ్యాత చిత్రకారులు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : తెలంగాణ అస్తిత్వం ఉగాది పండుగను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని రుస్తుం ఆర్ట్ గ్యాలరీ శనివారం రోజున ఉగాది శ్రీ విశ్వావసు నామ వసంతం' చిత్రాన్ని అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం, ఉగాది చిత్రాలను చిత్రించి లాంఛ నంగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అందరికి శ్రీ విశ్వావసు నామ ఉగాది శుభాకాంక్షలు తెలిజేస్తూ, పండుగలు సంస్కృతి సహజీవన శోభనుపెంచి సమాజాలను కళావంతం చేస్తాయన్నారు. ప్రకృతి పరవశించి బీదవాని గుండెల్లో దిగులు దులుపే విశ్వావసు నామ సంవత్సరం "ఉగాది" పర్వదినం' వికారాలను తరుమ షడ్రుచుల పచ్చడి, నవధాన్యాలను ప్రకృతి ద్వారా మనకు కానుకగా తెచ్చే. పంచాంగ శ్రవణంతో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళి కలను సిద్ధం చేసుకొనే విదంగా జాగృత పరుస్తుందన్నారు. "ఆగ మాగమై మూగ బోకు" కోకిల గానంలా దూసుకపో" ఆశయసాధనే ఉగాది మనకు" ప్రపంచ నలువైపులా ఆరోగ్యం శాంతి భద్రతలు ఆనందాలు వెల్లివిరియాలని అన్నారు. కోట్ల గుండెల అమూల్య ఐకమత్య ఖజానా నాతెలంగాణ అస్తిత్వంమని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని మతాల ఐకమత్యం, సంస్కృతి సంప్రదాయాలను రక్షిస్తూ ప్రజా సంక్షేమ పథకాల అమలు భారతావనికి కనువిప్పు కలగాలని విశ్వావసు నామ ఉగాది అందరి జీవి తాల్లో సుఖ సంతోషాలు ఐక్యతకునాందిపలకాలని మానవతా చిత్రకారులు రుస్తుం తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్ ఎ ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, ఎండి రహీం నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం అసిస్టెంట్ ప్రొఫెసర్ రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్ అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిరి.




## గుండ్రెండిపల్లిలో సీజ్ చేసిన ఇసుక బహిరంగంగా వేలం పాట

- సీజ్ చేసిన డంపును బహిరంగంగా వేలం వేశారు
- మూడు ట్రాక్టర్ల ఇసుక తొమ్మి ది వేల రూపాయలు కు దక్కించుకున్న నవీన్ కుమార్




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి లో మూడు ట్రాక్టర్లు ఇసుక డంపును వేలం వేసిన తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ ఘటన స్థలానికి చేరుకొని పోటీల్లో ముగ్గురు ఉ ండగా తొమ్మిది వేల రూపాయలకు నవీన్ కుమార్అనే వ్యక్తి బహిరంగంగా వేలం పాట పాడి శనివారం మూడు ట్రాక్టర్ ఇసుక, వాగు నుండి మట్టిని తవ్వి ఫిల్టర్ చేసి ఇసుకగా మారుస్తున్నారు ఈ విషయాన్ని గమనించి రెవెన్యూ సిబ్బంది అక్కడికి వెళ్లి ఇసుకను డంపును సీజ్ చేశారు శనివారం బహిరంగం వేలం పాట పాడి దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం కు మూడు లక్షల విలువగల మందులు పంపిణీ
### : ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి నిర్వాహకులు




అమీన్ పూర్ మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వాణి నగర్ కాలనీలో - ది నెస్టు వృద్ధాశ్రమము కు ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి నిర్వాహకులు మూడు లక్షల విలువగల మందులను ఇతర సామాగ్రిలను నిర్వాహకులైన -మలినేని అరుణ కు అందజేశారు. హాస్పిటల్ యాజమాన్యం దేవానంద్ మాట్లాడుతూ... వృద్ధ ఆశ్రమం కు ఆస్పటల్ తరఫునుండి మూడు లక్షల విలువగల మెడిసిన్ మరియు ఇతర సామాగ్రిలను అందజేయడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన మా హాస్పటల్ తరఫునుండి ఎల్లవేళలా అండగా ఉంటామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో అరుణ, పార్థసారథి, మాణిక్ రావు పాటిల్, కృష్ణ రెడ్డి , ప్రసాద్, రవికుమార్ పెరాచల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.












## బర్దిపూర్ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పులి మామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ఝరాసంగం మండలం, బర్దిపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖా మణి శ్రీ అవధూతగిరి మహారాజ్ పీఠాధిపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ శనేశ్వర శని త్రయోదశిని పురస్కరించుకొని తన కుమార్తె పులిమామిడి మాధవి జన్మదిన సందర్భంగా శ్రీ దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించి శనేశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకము, అర్చన కార్యక్రమము తన కుటుంబ సమేతంగా నిర్వహించారు. తదుపరి శివాలయంలో శివునికి అభిషేకం, అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈ దత్తగిరి ఆశ్రమం ముంబై హైవే 65, జహీరాబాద్ పట్టణానికి అతిసమీపంలో ఉందని, ఇట్టి ఆశ్రమం మహా అద్భుతమైనదని, శక్తివంతమైనదని, దైవచింతనకు ఈ ఆశ్రమం దోహదపడుతుందని, రానున్న రోజులలో ఈ ఆశ్రమం మహా ప్రసిద్ధి చెందుతుందని, మహా పుణ్యక్షేత్రంగా మారుతుందని, ఇక్కడ దత్తగిరి మహారాజ్ దిగంబర స్వామి ఇక్కడకు విచ్చేసి, తన మేధాత్తప శక్తితో ఆ దత్తాత్రేయుని దైవంశాన్ని ఇక్కడ ప్రతిష్టించడం జరిగిందని, శ్రీ దత్తగిరి మహారాజ్ వారి ఆధ్వర్యంలో ఈ ఆశ్రమం స్థాపించబడిందని వారు తెలియజేశారు. దత్తగిరి మహారాజ్ ఇక్కడ ఐదు వృక్షాలను స్థాపించి ఎంతో మహా తపస్సును చేసి చివరకు ఇక్కడే జింద సమాధి అయ్యారని, ఇక్కడికి విచ్చేసిన భక్తులకు ఆ దత్తాత్రేయ స్వామి అంశతో తాము కోరుకునే కోరికలు నెరవేరుతాయని పులిమామిడి రాజు అన్నారు. తదుపరి అవధూత ఐన అమ్మగారికి, అప్పగారికి, కుటుంబ సమేతంగా కలిసి పాదాభిషేకం నిర్వహించారు. శనివారం నాడు ఇక్కడికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆ శనీశ్వరునికి తైలాభిషేకం నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిత్వికులు, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు, తాలెల్మ రాము, మనోజ్, అఖిల్, నరేష్, సోమ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరిని చేర్చాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



***- కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం. - ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలపై చర్చ. - స్వయం ఉపాధి పథకాల అమలులో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు.***

***ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య వైద్య సేవలు. ఎస్సీ ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టే ఎందుకు ప్రత్యేక చర్యలు.***

***పారదర్శకంగా విచారణ బాధితులకు న్యాయం అందించేందుకు ప్రభుత్వపరంగా చర్యలు.***

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలందరిని చేర్చేలా కృషి చేయాలనీ, బడిబాట కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు . ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు.శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశమందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, పాల్గొని జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వాటి అమలు తీరును సమీక్షించారు. సామాజిక న్యాయం %ఁ% హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన %ఁ% దళిత వర్గాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (ఎస్సీ/ ఎస్ట పి ఓ ఏ ఆక్ట్ ) అమలు %ఁ% కేసుల పరిశీలన. కులవృత్తుల అభివృద్ధి, ఆర్థిక సహాయ పథకాల పురోగతి. విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ,సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ , వెనుకబడిన తరగతుల, గిరిజన , దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు . సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు. ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు. స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ , అమలులో సాంకేతిక సమస్యలు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన భూముల రక్షణ. అక్రమ ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు . సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతపై సమీక్ష. అంగన్వాడీ కేంద్రాల పనితీరు, పిల్లల ఆరోగ్య సంరక్షణ. తనికీలు నిర్వహించాలని అన్నారు .ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు. బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో పారదర్శకత. నిరపాయంగా బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు .ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవ్ రావు , జిల్లా సాంఘికసంక్షేమ శాఖ అధికారి అఖేలేష్ రెడ్డి , జిల్లావెనుకబడినతరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఆర్డీఓలు ,డిస్పీలు , జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## యాసంగి ధాన్యం కొనుగోలు కు అవసరమైన చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ మాధురి

**- జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు. - సహకార శాఖ, ఐకెపి, పోలీసు, రవాణా శాఖ సిబ్బందితో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ సమీక్ష.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ మాధురి అధ్యక్షతన సహకార శాఖ ,ఐకెపి, రవాణా, పోలీసు, రెవెన్యూ ,వ్యవసాయ శాఖ,అధికారులతో రైస్ మిల్లర్లు, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో 24 -25 సంవత్సరానికి జిల్లాలో 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. 195 కేంద్రాలు దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేయనున్నట్లు, 21 కొనుగోలు కేంద్రాలు సన్నరకం దాన్యం కోసం ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . 93 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకెపి ఆధ్వర్యంలో 89 కొనుగోలు కేంద్రాలు ,33 కొనుగోలు కేంద్రాలు డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ,ఒక కొనుగోలు కేంద్రాన్ని ఎఫ్ఎస్ సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనీ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల



ఏర్పట్లు చేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సంజీవ్ రావు , డిసిఎస్ఓ, శ్రీనివాస్ రెడ్డి డీఎస్ఓ, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ , జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి , ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి నిఖిల్ కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట మండల్ చిలపల్లి గ్రామానికి చెందిన ధార నిఖిల్ అనే విద్యార్థి సిర్గపూర్ మండల్ నల్లవాగు గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు శనివారం అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలుసుకొని శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యాన్ని చెప్పిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ ఈ కార్యక్రమంలో వారి వెంట కంగ్టి మండల పార్టీ అధ్యక్షులు గంగారాం, ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అంబ్రనాయక్, కృష్ణపూర్ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి, చిలపల్లి మాజీ సర్పంచ్ ప్రకాష్ భూమిరెడ్డి, తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## సోలక్ పల్లిలో చలివేంద్రం ప్రారంభించిన సీఐ నయుముద్దీన్



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల పరిధిలోని సోలక్ పల్లి లో అతినారం, లక్ష్మమ్మ, నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం అతినారం అంజమ్మ లక్ష్మ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును జిన్నారం సీఐ నయీముద్దీన్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సేవ చేయడానికి ముందుకు వచ్చిన అతినారం కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, రావుల కోరి,పరమేశ్వర్ రెడ్డి, వర్నాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు,జగన్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, రమేష్ గౌడ్, పెంటేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు నరేష్ గౌడ్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని బైరాన్ పల్లి గ్రామంలో ముస్లిం సోదరులకు యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బాపు రాజు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఈనెల 31న జరుపుకునే రంజాన్ వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక ఉపేందర్, యూత్ కాంగ్రెస్ దూల్మిట్ట మండల వైస్ ప్రెసిడెంట్ గుంటిపల్లి మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి కరీం, బర్మా సంపత్, కర్ర అంతిరెడ్డి, ఎండి ఖదీర్, ఎండి సల్మాన్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.